KAKINADA
1946

# జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయము కాకినాడ

కాకినాడ - 533 003. ఆంధ్రప్రదేశ్. ఇండియా

## విశ్వవిద్యాలయ గీతం

జయ జయ జయ జయ విద్యావల్లి - జె.యన్.టి.యు- కాకినాడ
ధ్యాన, జ్ఞాన, విజ్ఞాన కేంద్రమై - శాస్త్ర ప్రాశస్త్యముల - సాంద్రమై
.. జయ జయ జయ జయ విద్యావల్లి ..

❖ విద్యాలయముల కాద్యముగా - విద్యార్జన కారాధ్యముగా
మేధోద్యమమే మాద్యముగా - వరగుణదాయిని కిరీట ధారిణి
.. జయ జయ జయ జయ విద్యావల్లి ..

❖ వంశధార శ్రీకాకుళ హర్షం - విజయనగర గజపతుల రాజసం
నావిక, నౌకల ఉక్కు విశాఖ - ధార్మిక, కార్మిక కర్మాగారం
.. జయ జయ జయ జయ విద్యావల్లి ..

❖ వరిపైరుల సిరి నుభయగోదావరి - రఘుపతివేంకట రత్నసేవలు
ఆర్ధర్ కాటను ఆనకట్టలు - కందుకూరి సంస్కరణల స్మరణ
.. జయ జయ జయ జయ విద్యావల్లి ..

❖ కృష్ణా తీరపు ధాన్యాగారం - గుంటూరు పంటల ఘన వ్యాపారం
టంగుటూరి ప్రాకాశ మాశయం - యశో విశారద ఉషోదయం
.. జయ జయ జయ జయ విద్యావల్లి ..

❖ లక్ష్యముతో - క్రమ శిక్షణతో - సత్యా సత్య - విచక్షణతో
అక్షర - లక్షల - దక్షిణతో - ఆంధ్రా వనికే రక్షణ నీవు
.. జయ జయ జయ జయ విద్యావల్లి ..

జె.యన్.టి.యు.కాకినాడ.. జె.యన్.టి.యు.కాకినాడ.. జె.యన్.టి.యు.కాకినాడ

... జైహింద్ ...

రచన, సంగీతం : ఆచార్య కొక్కెరగడ్డ పూర్ణానందం
సివిల్ ఇంజనీరింగ్ విభాగం. జె.యన్.టి.యు. కాకినాడ